మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


వాట్సాప్ యూజర్లపై
## పెగాసస్ నిఘా



**ఎన్ఎస్ఓ గ్రూప్‌దే బాధ్యత**

**ధ్రువీకరించిన అమెరికా కోర్టు**

› 7

**పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..**


ఆదివారం
SUNDAY
22.12.2024

కరీంనగర్
KARIMNAGAR

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం
Pages: 14+32 Pages SUNDAY supplement

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 177 ‖ వెల (Price) రూ.8.00


సప్తమి

ఆదివారం, సూర్యోదయం: 6-42, సూర్యాస్తమయం: 5-47. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి పగలు 2-21 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి పూర్తి. వర్జ్యం: పగలు 2-19 నుంచి సాయంత్రం 4-07 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-23 నుంచి సాయంత్రం 5-46 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-18 నుంచి సాయంత్రం 5-02 వరకు. అమృతకాలం: రాత్రి 1-04 నుంచి రాత్రి 2-52 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# మా హామీలన్నీ అమలు కాకపోవడం నిజమే!

## ఇందుకు కారణం బీఆర్ఎస్సే

**వచ్చిన ఆదాయం, చేస్తున్న అప్పులు మొత్తం చెల్లింపులకే**

**అందుకే ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోతున్నాం**

**రూ.2 లక్షల వరకు రుణాలు మాత్రమే మాఫీ చేస్తామన్నాం**

**1.27 లక్షల కోట్లుంటే ఎన్నో అద్భుతాలు చేసేటోడిని!**

**తొక్కుకుంటూ ఇక్కడికి వచ్చిన.. అడ్డొస్తే తొక్కుతూ పోతా**

**అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**

హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు కావడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అంగీకరించారు. పలు పథకాలకు చెల్లింపులు కూడా సక్రమంగా జరగడం లేదని కూడా ఆయన పరోక్షంగా ఒప్పుకున్నారు. అదే సమయంలో ఇందుకు కారణం బీఆర్ఎస్ పార్టీ, నాటి ప్రభుత్వమేనని › 2వ పేజీలో

## స్వతంత్ర భారత చరిత్రలోనే ఎవరూ చేయనంత రుణమాఫీ చేసినం

27 రోజుల్లో మూడు విడుతల్లో రూ.2 లక్షల వరకు రుణాలున్న వారికి రూ.17,869 కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మాది. ఈ భారత దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా చేయనంత గొప్పగా రుణమాఫీ తెలంగాణ రాష్ట్రంలో చేశాం. నవంబర్ 30న 3.13 లక్షల మంది రైతులకు రూ.2,747 కోట్లు మళ్లీ రుణమాఫీ చేసినం. మొత్తంగా మొదటి సంవత్సరంలో 25,35,963 మంది రైతులకు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేసినం. ఇది మా పనితనం **-సీఎం రేవంత్‌రెడ్డి**

• **రుణమాఫీ కానే కాలె... మాకెప్పుడు చేస్తరు?**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎటువంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో శనివారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ధనోరా(బీ) సమీపంలోని ప్రధాన రోడ్డుపై బైఠాయించిన రైతులు. రూ.2 లక్షల వరకు రుణాలున్న రైతులందరికీ రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటిస్తుండగానే.. అదే సమయంలో రుణామాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళనకు దిగడం గమనార్హం.

## ఒక్క ఊరిలో 100% రుణమాఫీ అయినా

# రాజీనామా చేస్తా



ఏ ఊర్లో నిరూపించినా రాజకీయ సన్యాసం

24 గంటల కరెంటిస్తున్నట్టు నిరూపిస్తే..

శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తం

అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌రెడ్డి దిట్ట

చారాణా మాఫీతో మొత్తం అయినట్టు పోజులు

550 కోట్లతో పత్రికల్లో ప్రకటనలిచ్చి గప్పాలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లికి గట్టి కౌంటర్

కాంగ్రెస్ మంత్రులు కూడా సీఎం రేవంత్‌నే అనుసరిస్తున్నరు.. ఒకరేమో రుణమాఫీ మొత్తం అయ్యిందంటరు. మరొకరు కొంచెమే మిగిలి ఉన్నదంటరు. ఇంకొకాయన 70 శాతం చేసినమని చెప్తున్నరు. వారి మాటలు చూస్తుంటే రేవంత్‌రెడ్డి వారికి సరిగ్గా ట్రైనింగ్ ఇవ్వనట్టు తెలుస్తున్నది. ఇప్పటికైనా తప్పుడు మాటలు కట్టిపెట్టి వాస్తవాలు చెప్పాలె. **-కేటీఆర్**

హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ఏ ఊరిలోనైనా 100 శాతం రైతు రుణమాఫీ అయినట్టు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని, రాజకీయ సన్యాసం తీసుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. కొండారెడ్డిపల్లి, కొడంగల్, పాలేరు సహా ఎక్కడికైనా వెళ్లి రైతులను అడుగుదామని, ఒక్క ఊరిలో అయినా వందశాతం రుణమాఫీ అయినట్టు నిరూపించాలని సవాల్ చేశారు. 'అసెంబ్లీ ఎన్నికల ముందు రుణాలు తెచ్చుకోండి.. డిసెంబర్ 9న రుణమాఫీపై తొలి సంతకం చేస్తమన్నరు. ఏ ఒక్క ఊర్లో కూడా › 2వ పేజీలో

**మూడు పంటలకు భరోసా ఇస్తరా?**

సర్కార్ ఎకరానికి 17,500 బాకీ పడింది

స్థానిక ఎన్నికల్లో బురిడీ కొట్టించేందుకే

సంక్రాంతికి రైతు భరోసా డ్రామా: కేటీఆర్

› 2





## రాజధాని నడిబొడ్డున 'బిగ్' స్కెచ్!

**660 కోట్ల విలువైన ఐదెకరాల సర్కారు భూమి కబ్జా**

మూడేండ్లుగా కబ్జాకు ప్రయత్నిస్తున్న ప్రైవేటు వ్యక్తులు

కేసీఆర్ హయాంలో రెండుసార్లు అడ్డుకొని కేసులు నమోదు

మళ్లీ కొన్ని నెలలుగా ఆక్రమణకు కబ్జారాయుళ్ల ప్రణాళిక

ఇద్దరు ప్రైవేటు వ్యక్తుల మధ్య వివాదంగా కోర్టునూ తప్పుదోవ

కోర్టునుంచి ఇంజంక్షన్ ఆర్డర్ తెచ్చుకొని మళ్లీ ప్రవేశం

ఆ ఉత్తర్వులను సవాల్ చేయని రెవెన్యూ అధికారులు

తెర వెనక చక్రం తిప్పుతున్నదెవరన్న దానిపై అనుమానాలు

› 8

## ఆ హీరో ఏం మనిషి!



అల్లు అర్జున్‌పై రేవంత్‌రెడ్డి విసుర్లు

సినిమావాళ్ల ఆటలు సాగనివ్వను

సినీప్రముఖులపై కూడా విమర్శలు

హైకోర్టు ఆదేశాలపైనా కామెంట్లు

బెనిఫిట్ షోలు ఉండవు: కోమటిరెడ్డి

› 11

## వ్యక్తిత్వంపై దుష్ప్రచారం



అల్లు అర్జున్ ఆవేదన

- పర్మిషన్ ఉన్నందునే థియేటర్‌కు వెళ్లాను
- అక్కడ ఎలాంటి రోడ్‌షో నిర్వహించలేదు
- నాపై ఆరోపణలు వందశాతం అబద్ధం
- బాధిత కుటుంబానికి అండగా ఉంటాను: అర్జున్
- అర్జున్ చాలా బాధపడుతున్నాడు: అరవింద్

› 11

## నిండుసభలో సీఎం పచ్చి అబద్ధాలు



- ముఖ్యమంత్రి రేవంత్‌కు మతి భ్రమించింది.. రుణమాఫీ విషయంలోనే క్లారిటీ లేదు
- భరోసా ఎప్పుడిస్తరు? ఎంతమందికిస్తరు?.. పంటల బీమాపై చేతులెత్తేసిన ప్రభుత్వం
- అప్పుల విషయంలో తప్పుడు లెక్కలు.. కడుపులున్న అక్కసంతా రేవంత్ కక్కిండు
- నువ్వు చెప్పే గారడీ మాటలను ప్రజలు నమ్మరు.. వాస్తవాలు చెప్తామంటే మాకు మైక్ ఇవ్వరు
- రాష్ట్రాన్ని 1,700 కోట్ల సర్‌ప్లస్‌తో అప్పగించినం.. బహిరంగచర్చకు సిద్ధం: హరీశ్‌రావు సవాల్

› 10



## క్రెడిట్ దెబ్బ!

**ఇక బకాయిల చెల్లింపులు ఆలస్యమైతే కార్డుదారులకు వడ్డీ మోత మోగుడే!**

**30 శాతానికిపైగా వార్షిక వడ్డీరేటు**

**బ్యాంకులు వేసుకోవచ్చన్న సుప్రీంకోర్టు**

**16 ఏండ్ల క్రితం ఎన్‌సీడీఆర్‌సీ ఇచ్చిన తీర్పు తోసిపుచ్చిన అత్యున్నత ధర్మాసనం** › 13

## మరోసారి స్వల్ప భూకంపం

ప్రకాశం జిల్లాలో 3.1 తీవ్రతతో ప్రకంపనలు

వెల్లడించిన ఎన్‌జీఆర్ఐ

› 9



## హైదరాబాద్‌లో ఇండ్లకు తగ్గిన గిరాకీ

› 13

**అక్టోబర్-డిసెంబర్‌లో 47 శాతం పతనం**

**ప్రాప్‌ఈక్విటీ తాజా నివేదికలో వెల్లడి**








